

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 7 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5

## గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత శిక్షణ



**భద్రాచలం, నవంబర్ 8,ప్రజాజ్యోతి :** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ. భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిదిలో గల గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు డ్రోన్ సర్వీస్ టిక్నిషియన్, గెస్ట్ సర్వీస్ ఆసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్) ,ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ ఆసెబ్లీ ఆపరేటర్ (కంప్యూటరు హార్డ్వేర్ ) కోర్సులలో రెండు నెలల పాటు ఉచిత భోజన వసతితో పాటు ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు మరియు శిక్షణ ఆనంతరం ప్రైవేజ్ రంగంలో ఉపాధి ఆవకాశాలు కల్పించనున్నట్లు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతి యువకులకు శిక్షణ అందించే కోర్సు వివరాలు డ్రోన్ సర్వీస్ టిక్నీషియన్ కోర్సు కు ఏదైనా డిగ్రీ చదివి ఉండాలని వయస్సు 20 నుండి 30సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్) పదవ తరగతి లేదా ఆ పైన చదువులు చదివి ఉండాలని, 18 నుండి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, ఎలక్ట్రానిక్ హార్ట్వేర్ ఆసెంబ్లీ ఆపరేటర్ (కంప్యూటర్ ఆపరేటర్) కోర్సుకు డిప్లామా లేదా బటిఐ కోర్సు చేసి ఉండాలని 18నుండి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, గిరిజన యువతీ యువకులకు ఆవకాశం కల్పించబడునని ఆయన అన్నారు కావున ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్ఫికెట్లో ఈనెల 07 తేదీ నుండి 17వ తేదీ వరకు భవిత సెల్, ఐ టి డి ఏ భద్రాచలం నందు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు.



2 లో..

# ఆయన తీరు ఆక్షేపం...

- దరఖాస్తు దారుల విలాపం.....
- కార్యాలయంలో భాస్కరుడి కుంపటి....
- చెడ్డ పేరు తెచ్చేలా చేష్టలు.....
- తహసీల్దార్ దృష్టి పెట్టాల్సిందే.

భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తో పాటు మిగిలిన సిబ్బంది ప్రజల సమస్యలకు సత్వరమే స్పందిస్తూ ప్రజా మన్ననలు పొందుతుండగా... ఇటీవల కాలంలో విధుల్లో చేరిన ఓ ఉద్యోగి ప్రవర్తనపై దరఖాస్తుదారులు తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. "నా రూటే సపరేటు , నన్నెవరు ఏమి చేయలేరు" అంటూ సినిమా డైలాగ్‌లను తలపిస్తున్న ఇతగాడు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● భద్రాచలం, ప్రజాజ్యోతి




## జిల్లా ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష

**జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర బృందం**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 6, ప్రజా జ్యోతి** స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ జితేష్వి. పాటిల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై చర్చించారు, ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డా. గురిందర్ బీర్ సింగ్ – అడ్వైజర్ సి పి సి పిహెచ్సి, ఎన్.హెచ్.ఎస్.ఆర్.సి మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా–శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని

మిగతా 2 లో... ▸

## మహిళా మావోయిస్టు లొంగుబాటు

- లొంగిపోయిన మావోయిస్టు పై 17లక్షల రివార్డ్



**చర్ల, నవంబర్ 06, (ప్రజా జ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లోని ఖైరాగఢ్–చుయిఖాద న్– గ ండాయ్ జిల్లాలో సుక్మా జిల్లా, డోర్న పాల్ పోలీస్ స్టేషన్, తహసీల్ కొంట, అరలంపల్లి గ్రామానికి చెందిన 30 ఏళ్ల మహిళా నక్సలైట్ కమలా సోడి అలియాస్ ఉంగి అలియాస్ తరుణ గురువారం పోలీసు సూపరింటెండెంట్ కెసిజి ముందు లొంగిపోయింది లొంగిపోయిన మావోయిస్టు పై 17 లక్షల రివార్డ్ ఉన్నది .ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం యొక్క సరెండర్ పునరావాస విధానం–2025 కింద, ఆమెకు 50,000 ప్రోత్సాహక మొత్తం పునరావాస సౌకర్యాలు అందించబడుతున్నాయి అని అభివృద్ధి పనులు, భద్రతా దళాల నిరంతర చర్య విధానం నక్సలైట్లను లొంగిపోయేలా చేశాయని పోలీసులు తెలిపారు.



## ఇల్లెందులో గం' జాయ్ ' రవాణా యూత్ ముఠా అరెస్ట్

- గంజాయి తోపాటు గంజాయి ఆయిల్ స్వాధీనం
- పట్టుబడ్డ గంజాయి, గంజాయి ఆయిల్ విలువ రూ.23.43 లక్షలు

**ఇల్లెందు, నవంబర్ 6, ప్రజాజ్యోతి:** ఈజీ మనీకి అలవాటు పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అంటూ ఒకవైపు పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న యువతలో మార్పు రావడం లేదు. గంజాయికి ఎక్కువగా యువత అలవాటు పడి బానిసలు అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు గంజాయి రవాణాలోను యువతే కీలకంగా మారుతుండడం చెప్పుకోదగ్గ విషయం. ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో గురువారం సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఏడుగురు అంతరాష్ట్ర గంజాయి ముఠా పట్టుబడడం జరిగింది. ఈ ముఠాలో అందరూ యువతే ఉండడం గమనార్హం. ఒడిస్సా రాష్ట్రం నుంచి హైదరాబాదుకు అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి, గంజాయి ఆయిల్ ను పోలీసులు పట్టుకున్నారు. ఒక కారు రెండు ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేసి తనిఖీలు చేస్తున్న తరుణంలో రూ 9.93 లక్షల విలువైన 20 కేజీల గంజాయి. రూ 12.5 లక్షలు విలువైన గంజాయి ఆయిల్ ను ఒక కారును రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ ఏడుగురిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. గంజాయి, గంజాయి ఆయిల్ రవాణా చేస్తున్న హైదరాబాద్, రంగారెడ్డి నల్లగొండ జిల్లాలకు చెందిన సూర ప్రభు వాసంశెట్టి నరసింహా సాయికిరణ్ సఫావత్ హనుమంతు ఆవుల నవీన్,నక్క నాగ ప్రణదీప్, చింతడ సాయికుమార్, బీవర చరణ్ తేజ్ గా పోలీసులు అరెస్టు చేశారు.


# జాగ్రత్తలతోనే వ్యాధుల దూరం

- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి
- ప్రజలకు ప్రభుత్వ వైద్యుల సూచన
- పలు గ్రామాల్లో వైద్యశిబిరాల నిర్వహణ





**టేకులపల్లి,నవంబర్06, ప్రజాజ్యోతి:** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని డాక్టర్ కందుల దినేష్ పేర్కొన్నారు.గురువారం బొమ్మనపల్లి, కుంటల్ల, సులానగర్, సంపత్ నగర్, దుబ్బతండ, కొత్త తండ, చింతోనిచెలక తండ, బోడు, కోయగూడెం,గంగారం, టేకులపల్లి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్య సమావేశాలు, ఆదికర్మ యోగి గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాలలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. టేకులపల్లి లోని కస్తూరిబా గాంధీ బిసి బాలుర హాస్టల్లో జరిగిన వైద్య శిబిరంలో వైద్యాధికారి పాల్గొని పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి తగు చికిత్సను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలతో మాట్లాడుతూ చలికాలంలో చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జ విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక,ధరణి,శైలజ, ఇంద్రజ, అమూల్య, ఏఎన్ఎంలు మానస, కమల, రమా కుమారి,కళావతి, వీరభద్రమ్మ,సులోచన, స్వప్న, వెంకటరమణ,అరుణకుమారి, సుజాత,లక్ష్మీబాయి, చంద్రకళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయన తీరు ఆక్షేపం...

- దరఖాస్తు దారుల విలాపం.....
- కార్యాలయంలో భాస్కరుడి కుంపటి....
- చెడ్డ పేరు తెచ్చేలా చేష్టలు.....
- తహసీల్దార్ దృష్టి పెట్టాల్సిందే.

**భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తో పాటు మిగిలిన సిబ్బంది ప్రజల సమస్యలకు సత్వరమే స్పందిస్తూ ప్రజా మన్ననలు పొందుతుండగా... ఇటీవల కాలంలో విధుల్లో చేరిన ఓ ఉద్యోగి ప్రవర్తనపై దరఖాస్తుదారులు తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. "నా రూటే సపరేటు , నన్నెవరు ఏమి చేయలేరు" అంటూ సినిమా డైలాగ్‌లను తలపిస్తున్న ఇతగాడు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

● భద్రాచలం, ప్రజాజ్యోతి

**భద్రాచలం , నవంబర్6, ప్రజాజ్యోతి :** భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తో పాటు మిగిలిన సిబ్బంది ప్రజల సమస్యలకు సత్వరమే స్పందిస్తూ ప్రజా మన్ననలు పొందుతుండగా, ఇటీవల కాలంలో విధుల్లో చేరిన ఓ ఉద్యోగి ప్రవర్తనపై దరఖాస్తు దారులు తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. "నా రూటే సపరేటు , నన్నెవరు ఏమి చేయలేరు" అంటూ సినిమా డైలాగ్‌లను తలపిస్తున్న ఇతగాడు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తహసీల్దార్ కార్యాలయంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు సమన్వయం సాధించి ప్రజలకు సత్వర సేవలు అందించే దిశగా కృషి చేసి, భద్రాచలం ప్రజల ప్రశంసలు అందుకున్నారు.కానీ, ఇటీవల విధుల్లో చేరిన ఓ కొత్త ఉద్యోగి రాకతో మళ్లీ ప్రజలకు ఇబ్బందులు మొదలయ్యాయని దరఖాస్తుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు సత్వరంగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా, ఆదేశాలను పట్టించుకోకుండా పత్రాలు అన్ని సమర్పించిన కానీ "పత్రాలు సరిగ్గా లేవనే " సాకుతో దరఖాస్తుదారులను తిరిగి పంపిస్తూ కలెక్టర్ ఆదేశాలకే తూట్లు పొడుస్తున్నాడని ఆరోపిస్తున్నారు.మీ సేవ ద్వారా దరఖాస్తు చేసిన పత్రాలను పరిశీలించి జారీ చేయాల్సిన బాధ్యత ఉన్నా, తన పై అధికారికి సమర్పించాల్సిన ఈతగాడు "నా వద్దకు దరఖాస్తుదారుడు వస్తేనే జారీ చేస్తాను" అనే ధోరణితో వ్యవహరిస్తున్నాడని దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు. మీసేవ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించి రసీదు తీసుకుంటున్నప్పటికీ, "ఫైల్ కనిపించట్లేదు, జిరాక్స్ తీసుకు రండి" అని చెప్పి దరఖాస్తుదారులను మళ్లీ మీసేవలకు పరుగులు పెట్టిస్తూ, దరఖాస్తుదారులకు అదనపు ఖర్చు, సమయ నష్టం, మానసిక ఇబ్బందులు కలగజేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విధులు చేపట్టిన కొద్ది కాలంలోనే సిబ్బందితో సమన్వయం చేసుకుని భద్రాచలం ప్రజలకు నాణ్యమైన సేవలందించి మంచి పేరు సంపాదించిన తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఇప్పుడు ఆ ఉద్యోగి స్వేచ్ఛాధికారపు నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ ఘటనలపై తహసీల్దార్ దృష్టి సారించి ప్రజలకు అవరోధం కలిగిస్తున్న ఈతగాడిపై తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ గళమెత్తుతోంది. ప్రజా సేవా రంగం అనేది కేవలం ఉద్యోగం కాదు బాధ్యతని ఒక్కరి నిర్లక్ష్యం వందలాది దరఖాస్తుదారుల ఆశలను దెబ్బతీస్తుందని .భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం ఇప్పటి వరకు సంపాదించిన మంచి పేరు చెడిపోకుండా ఉండాలంటే, తహసీల్దార్ తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరమని భద్రాచలం ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

బృందం అభిప్రాయం వ్యక్తం చేశారు, సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ( జి జి హెచ్ కొత్తగూడెం, ఎం సి హెచ్ ఈ.రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్ పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్యసిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, ,అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు.జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ అన్నారు, సిఆర్ఎం బృందంలో, డా. బి. వెంకట శివారెడ్డి – అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏఐఐఎంఎస్ మంగళగిరి, డా. అజయ్ పాండే , అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.ఆర్.సి లక్నో, డా. అంకిత కాంకర్య – అసిస్టెంట్ ప్రొఫెసర్ పి జి ఐ ఎం ఈ ఆర్ చండీగఢ్, డా. అనర్ సింగ్



డాకర్ – సీనియర్ కన్సల్టెంట్ ఎన్ హెచ్ ఎం డా. కల్పనా భవానియ – సీనియర్ కన్సల్టెంట్ పి హెచ్ ఏ, ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తండా - లక్ష్మీపురం బ్రిడ్జి స్థలం పరిశీలన



**టేకులపల్లి,నవంబర్06,ప్రజాజ్యోతి:** మండలంలోని కొత్త తండా(పి) గ్రామంలో లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే దారి నందు బ్రిడ్జి నిర్మాణం కావాలని గ్రామస్థులు కోరడంతో గురువారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, పంచాయతీ రాజ్ ఏఈ నవీన్ తో కలిసి స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలో బ్రిడ్జి మంజూరు చేసేవిదంగా కృషి చేస్తామని హామీ ఇవ్వటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, వినయ్,సుధాకర్, సుధీప్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ యాస్ పౌండ్ లో స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించాలి

- ఏఐటీయూసీ



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 6, ప్రజా జ్యోతి:** పాల్వంచ పట్టణం లోని కేటీపీఎస్ యాస్పౌండ్ లో స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ పాల్వంచ అల్లూరి సెంటర్లో ఏఐటీయూసీ అనుబంధ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు,అన్నారపు వెంకటేశ్వర్లు,నిమ్మల రాంబాబులు మాట్లాడుతూ....మొదటి నుండి కేటీపీఎస్ (బూడిద) యాస్పౌండ్ ను నమ్ముకొని పాల్వంచ లోని 129 మంది ఓనర్లు లారీలు, టిప్పర్లు. అప్పులు చేసి కొనుక్కొని దశాబ్దాల తరబడి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే కు తోలుతున్నారని.గత 4 నెలల క్రితం స్థానికేతరుడు అయిన పుచ్చకాయల వీరభద్రం అనే వ్యక్తి తన రాజకీయ, ధన బలం ఉపయోగించి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే వారితో కుమ్మక్కై కొందరు ప్రజాప్రతినిధులకు తప్పుడు రిపోర్టు ఇచ్చి వారిని కూడా తప్పుదోవ పట్టించి. కేటీపీఎస్ యాస్ తోలుతున్న స్థానిక 129 మంది ఓనర్ల టిప్పర్, లారీలను ఆపుచేయించి వైరా, ఖమ్మం ప్రాంతానికి చెందిన లారీలతో యాస్ ను తరలిస్తున్నాడని.దశాబ్దాల తరబడి కేటీపీఎస్ ద్వారా వెలువడే కాలుష్యాన్ని పీల్చి ,బూడిద ప్రభావం పడి వేలాది మంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా, వందల ఎకరాల భూములు పంటకు నోచుకోక బీడు భూములుగా మారిపోయినా స్థానిక ప్రజలు భరిస్తున్నారని, స్థానిక గిరిజన, గిరిజనేతర పేద వారికి. కే టి పి ఎస్ లో అవకాశం రావడమే అరాకొరగా ఉన్నదని.వి శ్రీలత కన్స్ట్రక్షన్ పేరున పర్మిషన్ తీసుకుని ఇక్కడి స్థానిక లారీ ఓనర్లు రోజుకు వందల లోడ్ లు యాస్ ను తరలిస్తుంటే అది చూసి ఓర్వలేని, జీర్ణించుకోలేని పుచ్చకాయల వీరభద్రం పాల్వంచ స్థానిక లారీ ఓనర్ల పొట్ట కొట్టి, వారిని అప్పుల పాలు చేసి బజారున పడేయాలనే దురుద్దేశంతో కుట్రపన్ని స్థానికుల లారీలు యాస్ తోలకుండా ,ఒకవేళ తోలినా అక్కడ దిగుమతి చేసుకొకుండా ఆపడం, దీనికి రాష్ట్రస్థాయి మంత్రుల సహకారం తీసుకోవడం చాలా దుర్మార్గమని.ఈ విషయంపై పోలీసులకు, సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.ఇప్పటికైనా స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించి., పాత రన్నింగ్ టెండర్లను కొనసాగించాలని. లేనిపక్షంలో ఎఐటియుసి అనుబంధ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు వి పద్మజ. ఏఐటియుసి నాయకులు:శనిగరపు శ్రీనివాస రావు,లాల్ పాషా, రామాచారి, అల్లి వెంకటేశ్వర్లు, ఇ.రామారావు, చెన్నయ్య,వాంకుడోత్ రవి,కరీం పాషా, సత్యనారాయణ,లారీ ఓనర్స్: కసిరెడ్డి మధుకర్ రెడ్డి, సీతారాములు, రాంబాబు, శ్రీనివాసరెడ్డి,బాధుల్లాహ్, వేణు, దుర్గా ప్రసాద్, వెంకట్, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆదాయ వనరులు ఘనం

# పంచాయితీలకు చెందని వైనం

- మండల కేంద్రంలో జోరుగా బహుళ అంతస్తులు
- ఆదాయం కోల్పోతున్న గ్రామ పంచాయతీ.
- కొత్త ఇల్లు రికార్డులలో నమోదు కాదు. ఇంటి పేర్ల మార్పిడి జరగదు
- ఇబ్బందులు పడుతున్న ఇంటి నిర్మాణదారులు






**జూలూరుపాడు, నవంబర్ 6 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని వెంగన్న పాలెం గ్రామపంచాయతీకి వనరులు ఉన్నప్పటికీ నిబంధనలతో ఆదాయానికి తూట్లు పడుతున్నాయి .మండల కేంద్రంలో కొత్తగా ఇంటి నిర్మాణాలు బహులు అంతస్తులు జరుగుతున్నప్పటికీ నిబంధనలతో పంచాయితీ ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. వెంగన్నపాలెం గ్రామపంచాయతీ హెడ్ క్వార్టర్ కావడంతో వ్యాపార సముదాయాలు అభివృద్ధిం చెందుతున్నాయి దీంతో జనాభా మం డల కేంద్రానికి రావడం స్థలాలు కొనుగోలు చేయడం ఆ తర్వాత నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నప్పటికీ ఇంటీని గ్రామ పంచాయతీలో నమోదు చేసుకోవాలంటే ఆన్లైన్ కావడం లేదు మరోపక్క ఇండ్ల యజమానుల పేర్లు తప్పులు పడడం ఇండ్లు కొనుగోలుదారులు కొనుగోలు చేసి మార్చుకోవాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది యేడ్ల తరబడి ఇల్లు కట్టుకొని అందులో ఉంటున్నప్పటికీ యజమానిఇంటిపేరు మాత్రం గ్రామపంచాయతీలోకి నమోదు కావడం లేదు ఇప్పటివరకు నూతన ఇంటి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ రికార్డుల్లో యజమాని పేరు లేకపోవడం ఇబ్బందికరంగా మారుతుంది యజమాని ఇంటిని అవసరాల నిమిత్తం ఎక్కడైనా తాకట్టు పెట్టాలన్న తన అవసరాలు తీర్చుకోవాలన్న ఇబ్బందికరంగా మారింది మరోపక్క ప్రధాన రహదారి పక్క మూడు నాలుగు అంతస్తులు నిర్మాణాలు జరిగాయి జరుగుతున్నప్పటికీ వాటి వివరాలు గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు చేయలేకపోతున్నారు మరి ఇంత ఆదాయం గ్రామపంచాయతీకి ఉన్నప్పటికీ ఆదా యం పొందలేకపోతుంది చాలా మం ది మహిళ అంతస్తులదారులు వ్యాపారస్తులు కూడా ఇంటి పన్నులు చెల్లించాలంటే ఎక్కడ చెల్లించాలో అర్థం కాని పరిస్థితి దాంతో ఇంటి పన్నులు ద్వారా వచ్చే ఆదాయం కూల్పోవాల్సి వస్తుంది మరొపక్కఇంటికి విద్యుత్ మీటర్ ఇవ్వాలంటే ఇబ్బందికరంగా మారుతుంది విద్యుత్ మీటర్ పొందాలంటే గ్రామ పంచాయతీలో ఇంటి పనులు తప్పనిసరి ఇంటి పన్ను కట్టా లంటే గ్రామపంచాయతీ రికార్డులో యజమాని పేరు నమోదు కావాల్సి ఉంది ఓపక్క నమోదు చేసుకోవాలంటే ఆన్లైన్ ద్వారానే అంటున్నారు కానీ ఆన్లైన్లో కొత్త ఇండ్ల పేర్లు నమోదు చేసుకోవేడం గానీ పేర్లు మార్పిడి గాని జరగడం లేదు పెద్ద మొత్తంలో గ్రామపంచాయతీ ఆదాయాన్ని సైతం కోల్పోవాల్సి వస్తుంది ఇప్పటికైనా జిల్లా అధికారులు నిబంధనలను సడలించి గ్రామపంచాయతీ రికార్డుల్లో యజమానుల పేర్లు నమోదు చేసుకునే విధంగా తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా తగు చర్యలు తీ సుకొని ఇంటి యజమానుల సమస్యలను తొలగించాల్సిందిగా కోరుతున్నా రు .ఈ సమస్య ఎన్నో ఏళ్ల నుంచి ఇబ్బందికరంగా మారింది ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందంటున్నారు ఇంటి యజమానులు.

#### బహుళ అంతస్తులు పై చర్యలు శూన్యం

వెంగన్నపాలెం ప్రధాన రహదారికి ఇరువైపులా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు మాత్రం వారికి ఎలాంటి నోటీసులు కానీ ఇవ్వడం లేదు. బహుళ అంతస్తులు కట్టాలంటే మరి ఉన్నతాధికారుల అనుమతులు తప్పనిసరి అలాంటివి ఏమీ లేకుండా మండల కేంద్రంలో బహుళ అంతస్థులు నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి వీటిపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం. గమనార్హం.

#### విద్యుత్ మీటర్లు ఎలా ఇస్తున్నారు

గ్రామపంచాయతీలో ఇంటిపేరు నమోదు అయి ఇంటి పన్ను రసీదు ఉంటే మాత్రమే విద్యుత్ మీటర్ ఇవ్వాల్సి ఉంది కానీ ఎలాంటి ఇంటి పన్నుల చేతులు లేకుండానే నూతన ఇండ్ల నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు అందుతున్నాయి అవి ఎలా ఇస్తున్నారనేది కూడా ప్రశ్నగా మిగులుతోంది.

#### లైసెన్స్ లేకుండానే కొన్ని షాపులు


మండల కేంద్రంలో కొన్ని షాపులకు లైసెన్సు లేకుండానే వ్యాపారాలు జరుగుతున్నాయి. ఈ విధంగా కూడా గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. మండలంలో ఎన్ని షా పులు ఉన్నాయి ఎంతమంది లైసెన్స్ ద్వారా వ్యాపారం చేస్తున్నారు అనే విషయాలు కూడా ప్రశ్నార్ధకంగా ఉన్నాయి.

## పాల్వంచలో దొంగతనం ప్రయత్నం విఫలం

- 9 మంది అరెస్ట్,ఒకరు పరారీ.




**పాల్వంచ టౌన్,నవంబర్ 6(ప్రజా జ్యోతి ):** పాల్వంచ పట్టణంలో రాత్రివేళ దొంగతనం యత్నం విఫలమైంది. గురువారం ఉదయం 2 గంటల సమయం లో పాల్వంచ దమ్మపేట సెంటర్ దగ్గర ఉన్న మారుతి సుజుకి షోరూమ్ సమీపంలోని జమ్ముల గార్డెన్ వద్ద రెండు కార్లలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను నైట్ పెట్రోలింగ్లో ఉన్న పాల్వంచ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సోదాలో వారి వద్ద ఒక కత్తి,రెండు ఐరన్ రాడ్లు,నాలుగు మంకీ కాప్స్ లభించాయి. విచారణలో వారు దమ్మపేట సెంటర్లో నివసిస్తున్న అబ్దుల్ రసూల్ S/o మొహమ్మద్ ఈసా తల్లి ఫరా సుల్తాన వద్ద డబ్బులు దొంగతనం చేయాలని,ఎవరైనా అడ్డుకుంటే చంపేసి అయినా డబ్బు దోచుకురావాలనే ఉద్దేశంతో ఆయుధాలతో వచ్చారని వెల్లడించారు.ఈ కుట్రను అబ్దుల్ రసూల్ భార్య ఇసరత్,కుమారుడు అబ్దుల్ వాజిద్,అలాగే ఇసరత్ తండ్రి మొహమ్మద్ ఉస్మాన్ ప్రణాళిక చేసినట్టు తెలిసింది.మొహమ్మద్ ఉస్మాన్ తన పరిచయస్తులతో కలిసి జనగాం,సిద్దిపేట, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన మరో ఎనిమిది మందిని కలుపుకుని పాల్వంచకు వచ్చి రెక్కీ నిర్వహిస్తుండగా,పాల్వంచ టౌన్ ఎస్సై కె. సుమన్ నేతృత్వంలోని పోలీసులు వారిని పట్టుకున్నారు.పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి వారిని జ్యుడీషియల్ రిమాండ్కి పంపించారు.



**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

1. మహమ్మద్ ఉస్మాన్ (60), బచ్చన్నపేట, జనగాం జిల్లా
2. మహమ్మద్ అబ్దుల్ వాజిద్ (20), దమ్మపేట సెంటర్
3. గంగారం కృష్ణ (35), కొడవటూరు, జనగాం జిల్లా
4. తాడూరి దాసు (31), రామసాగర్, సిద్దిపేట జిల్లా
5. ఇసకంటి ఇమాన్యేల్ (42), దమ్మాయిగూడ, హైదరాబాద్
6. పొడిశెట్టి ప్రవీణ్ (37), దమ్మాయిగూడ, హైదరాబాద్
7. యర్రా కనకరాజు (37), కన్నబోయినగూడెం, జనగాం జిల్లా
8. బండారపు నాగరాజు (31), కొడవటూరు, జనగాం జిల్లా
9. కొత్తకొండ గణేష్ (26), నెక్కొండ

**పరారీ లో ఉన్నది:** మొహమ్మద్ ఇసరత్ (35),గృహిణి, దమ్మపేట సెంటర్,పాల్వంచ.పాల్వంచ పోలీసులు ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు చిరస్మరణీయం

- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య



**భద్రాచలం టౌన్, నవంబర్ 6(ప్రజా జ్యోతి ):**గురువారం భద్రాచల పట్టణంలో గ్రీన్ భద్రాద్రి, క్రాంతి విద్యాలయం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని క్రాంతి విద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులతో కలి క్రాంతి విద్యాలయంలో ఈ రోజు మొక్క నాటడం అనేది గొప్ప విషయమని,ఒకప్పుడు చెట్లు నరికివేతకు గురై భద్రాచలం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయిందని, గ్రీన్ భద్రాద్రి వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, వృక్షాలుగా చేస్తూ, నేడు భద్రాచల పట్టణాన్ని పచ్చని భద్రాద్రి గా మార్చారని, అట్టి ఘనత గ్రీన్ భద్రాద్రి దేనని, ఈ బృహత్తర కార్యక్రమం వెనుక ఎంతో కృషి ఉందని, భద్రాచల పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనార్ధం విచ్చేయు భక్తులకు చల్లటి నీడని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన గ్రీన్ భద్రాద్రికి అభినందనలని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, భద్రాచల పట్టణాన్ని మనందరం కలిసి హరిత భద్రాద్రిగా మారుద్దామని, ఇట్టి సమాజహిత కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమరౌతు సమత, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్లు జి. యస్. శంకర్ రావు, కామిశెట్టి కృష్ణార్జున రావు, తిప్పన సిద్ధులు, డాక్టర్ విజయ రావు, డాక్టర్ శివరామ కృష్ణ ప్రసాద్, కె. వాణి రామ్, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పరిమి శ్రీనివాసరావు, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, కోలపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, రామ్ మోహన్ రెడ్డి, రామలక్ష్మి, ఆదిత్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ కు ఆర్థికసాయం



**బూర్గంపహాడ్,నవంబర్ 6(ప్రజా జ్యోతి ):**బూర్గంపహాడ్ మండల విద్యాశాఖ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న నాగమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో మండల పిఆర్టియు కమిటీ సభ్యులు గురువారం బూర్గంపాడులోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మండల కమిటీ తరపున రూ.30,000 ఆర్థికసాయంగా అందజేశారు. సహాయం అందించిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు పేరుపేరునా మండల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి జగన్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బి.భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి ఎన్ చంద్రు, జిల్లా ఉపాధ్యక్షులు బి.రామారావు ఈశ్వర్, జిల్లా కార్యదర్శి సైదులు, మండల మహిళా కార్యదర్శి ఉమా, సీనియర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎం.శిరోమణి,టి.కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు



**బూర్గంపహాడ్,నవంబర్6(ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నకిరిపేట,కృష్ణ సాగర్ ఎస్టీ కాలనీ, ఉప్పుసాక గ్రామాల్లో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ఆదేశానుసారం ఆదికర్మ యోగి మండల నోడల్ ఆఫీసర్,ఎంపీడీవో జమలారెడ్డి సమక్షంలో గురువారం గ్రామ సభలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆదికర్మ యోగి అభియాన్ గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. ఆదిసేవా కేంద్రాల ద్వారా గ్రామాల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు గ్రామస్థాయిలో 2030 నాటికి గ్రామ గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో బిఎంటీ పీ.జే నాగరాజు, సి సి రాంబాబు,హెచ్ఈఓ రవి,పంచాయతీ సెక్రటరీలు రుక్మిణి నాగిరెడ్డి రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తీపికబురు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ఆళ్ళపల్లి.నవంబర్6.ప్రజాజ్యోతి:**రైతులకు అండగా నిలవడానికి, ఖరీఫ్ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడానికి ఉద్దేశించిన నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (జీసీసీ) ఈ రోజు ఆళ్ళపల్లి మండల. మర్కోడు పంచాయతీలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇల్లందు( జీ సి సి )మేనేజర్ మాట్లాడుతూ, "రైతు సంక్షేమమే మా ధ్యేయం. పండించిన పంటకు గిట్టుబాట అందించాలనే లక్ష్యంతోనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఇకపై రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని నేరుగా ఇక్కడ విక్రయించుకోవచ్చు," అని భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ధాన్యం బరువు, నాణ్యత పరిశీలన ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కేంద్రం ద్వారా ప్రతి రైతుకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మర్కోడు జీసీసీ సేల్స్ మెన్. లక్ష్మయ్య.బాలాజీ. ఇల్లందు జీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎం. భూషయ్య.రైతులు మాజీ జడ్పీటీసీ హనుమంతు, తాళ్ళపల్లి వెంకన్న, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ(రూరల్ ),నవంబర్ 6(ప్రజా జ్యోతి ):**కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం రోజున 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు.దేవస్థాన ఈఓ ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు అర్చకులు ప్రత్యేక పూజలు,హారతి, నివేదనలు నిర్వహించగా భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,సభ్యులు అడుసుమెల్లి సాయిబాబా,చెరుకూరి శేఖర్ బాబు పాల్గొన్నారు.

**ఈ రోజు ఆలయంలో టెండర్–బహిరంగ వేలం:** నవంబర్ 7వ తేదీ ఉదయం 11 గంటలకు దేవస్థానానికి చెందిన షాపులు,చీరల ప్రోగు హక్కులు,పూలు–పూల దండల అమ్మక హక్కులు,ఫోటో విక్రయ హక్కులపై టెండర్ కం–బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.2026 సంవత్సరానికి అవసరమైన వస్తువుల సరఫరా కొటేషన్లు కూడా కోరినట్లు తెలియజేశారు.

## పాల్వంచలో డ్రగ్స్ పై చైతన్య ర్యాలీ

- గంజాయి రహిత దిశగా పోలీసులు అవగాహన కార్యక్రమం.




**పాల్వంచ టౌన్,నవంబర్ 6 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో పోలీసులు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం పేరుతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వద్ద లక్ష్మీదేవిపల్లి ప్రాంతం నుంచి ర్యాలీ ప్రారంభమైంది.ఈ ర్యాలీలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు,పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.యువత రకరకాల మత్తు పదార్థాలకు అలవాటు పడటం వలన తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.అలాగే, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా యువతతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్, సీఐ,రూరల్ ఎస్ఐ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 95 వేలు పలికిన కోలాగారం కాటా రుసుం వేలంపాట



**టేకులపల్లి,నవంబర్06,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఉప్పు దీప్తి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10గంటలకు కోలాగారం కాటారుసుం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆరుగురు పాల్గొన్నారు. 10000 రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. టేకులపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ వాసు 95 వేలకు కోలాగారం కాటా రుసుం దక్కించుకున్నారు.

## అంగన్వాడి సెంటర్ భవనం నిర్మించాలి

- గోండ్వానా సంక్షేమ పరిషత్





**చర్ల, నవంబర్ 06 (ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో గురువారం కొయ్యూరు పంచాయతీ పరిధిలో లో గల రామంజపురం గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ బృందం గ్రామ ఆదివాసులతో కలిసి పనికిరాని క్రీడామైదానం ను పరిశీలించి ఆ ప్రదేశంలో తక్షణమే రామంజపురం అంగన్వాడి సెంటర్ పక్కా భవనమును నిర్మించాలని జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయాలని ఆ సెంటర్లో ఇప్పటివరకు అంగన్వాడీ టీచర్ లేకుండా ఒక ఆయాతోటే ఒక పూరి గుడిసెలో ఆ సెంటర్ ను నడిపిస్తున్నారని అన్నారు.కొయ్యూరు గ్రామంలో కూడా స్థలం ఉన్నప్పటికీ అధికారులు ఆ స్థలమును పరిశీలించకుండా ఒక ఇంటిలో అద్దె భవనంలో ఏర్పాటు చేసారు కానీ అక్కడ అంగన్వాడి టీచర్ లేకపోవడం వలన పిల్లల బాగోగులను ఎవరు పట్టించుకోవడంలేదని పిల్లలకు పౌష్టిక ఆహారం బాలింతలకు పౌష్టిక ఆహారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఈ రెండు గ్రామాలలో అర్హులైన ఆదివాసులతో అంగన్వాడి టీచర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు. పూణేం వరప్రసాద్. ఇర్పా ప్రకాష్. ఎలగల విజయలక్ష్మి. ఎలగల పుష్ప. కనితి రాజు. కనితి రవి పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం



**భద్రాచలం, నవంబర్ 8,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివవారికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. స్వామి వారిని అందంగా అలంకరించి నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ కి విముక్తిఎన్నడూ?

- కాలం గడుస్తున్న "ఎక్కడ వేసిన గొంగళి "అక్కడే అన్నట్టుగా ఉంధి



**అశ్వాపురం, నవంబర్ 6 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణచేసి వ దిలేశారు, దాని వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనివి సెంట్రల్ లైటింగ్ పనులు శూన్యం అని అశ్వాపురం మాజీ ఉప సర్పంచ్ బీఆర్ఎస్ నేత భూక్యా చందులాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ తోపాటు సెంట్రల్ లైటింగ్ పనికి నిధులు మంజూరైనప్పటికీ రెండేళ్లుగా రోడ్డు విస్తరణ పని పూర్తి చేయకుండా కాలయాపన చేయడం చాలా దారుణం అన్నారు. కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం చూస్తుంటే ప్రజాప్రభుత్వం గా గొప్పలు చెప్పుకునడానికి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి రోడ్ల దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హడావుడుగా రోడ్డు విస్తరణ కోసం రోడ్డు మొత్తం తవ్వి గుంతలుగా మార్చడంతో తవ్వి వదిలేసిన రోడ్డుపై వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చిన దుమ్మూ ధూళి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఉదయం , సాయంత్రం పూట నిర్వహించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వద్ద దుమ్ము ధూళితో నిండిపోతుందని, ఇప్పటికే పలు వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారని గుర్తు చేశారు.గత వానాకాలంలో కరుణించండి మహాప్రభో అని పలుమార్లు విన్నవిస్తే వర్షాకాలం పూర్తికాగానే పనులు చేస్తామని చెప్పి ఇప్పటికీ మొదలు పెట్టకపోవడం ప్రజల పై వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. తక్షణమే పనులు చేపట్టకపోతే స్థానిక ప్రజలు, వ్యాపారస్తులతో కలిసి బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులం ప్రధాన రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.

# కొండెక్కిన ఇటుక రేటు

- అధిక రేట్లతో ప్రజల జేబులకు చిల్లు
- ఇటుక రేట్లు పెరగడంతో మధ్యలో ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- ఆవేదన చెందుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులు



**అశ్వాపురం, నవంబర్ 6 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఇటుక బట్టీల యజమానులు ఇటుక ధరలను మూడింతలు పెంచడంతో, ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించింది. అర్హులమైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించుకోవడానికి, ఆదరణ చూపించింది. ఇదే అదునుగా భావించి ఇటుక బట్టీల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి ఇటుక పై మూడింతల రెట్లు పెంచారని, అదే కాకుండా తోలకాల రేట్లు పెంచారని అని అడగగా ప్రభుత్వం నుంచి మీకు 5 లక్షల రూపాయలు వస్తున్నాయి కదా అని దబాయిస్తున్నారు, ప్రభుత్వం నిరుపేదలకు సహాయం చేస్తుంటే వాళ్ల జేబులు దండుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన సమయము చూసి రేట్లు పెంచుతున్నారు. మాకు నిలువ నీడ లేక మేముంటే ప్రభుత్వం నుంచి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరైనవి. దానినీ ఆసరాగా చేసుకుని ఇటుక రేట్లను పెంచడం అనేది దుర్మార్గమని, మేము ఇండ్లు పూర్తి చేసుకునే పరిస్థితుల్లో లేమని లబ్ధిదారులు వాపోతున్నారు, 18000 తీసుకుంటూ నాసిరకమైన ఇటుకలు పంపిస్తున్నారని ట్రాక్టర్ లోడు 2000 ఉండాల్సింది 1800, 1900 ఇటుక ఉంటున్నాయని, ఇలా నిరుపేదలమైన మమ్మల్ని మోసం చేస్తున్నారని, ఈ విషయంపై తక్షణమే అధికారులు స్పందించి మాకు తగు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘించినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములను వినియోగిస్తూ నాలా పన్ను చెల్లించాల్సి ఉంటుంది వ్యాపారులు పనులు చెల్లింపు పట్టించుకోవడం లేదు కాలుష్య నియంత్రణ భూగర్భ జల వనరులు పంచాయతీలు కార్మిక శాఖ విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది .ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు వాటర్ చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు వాగులు ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు ప్రభుత్వానికి ఎలాంటి రాయాల్టీ చెల్లించడం లేదు ఇటుక బట్టీలో పని చేసే కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయింది ఒరిస్సా మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకోవచ్చు పని చేయించుకుంటున్నారు ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్స్ ఎరవేసి తక్కువ రూపాయలకు ఇక్కడికి తీసుకు వచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు వాళ్లకి ఎలాంటి రక్షణ లేకుండా గుడ్డు చాకిరీ చేయిస్తూ లాభాలను గడిస్తున్నారని తెలుస్తుంది. ఇది ఇలాగా ఉండగా ఇటుక రేట్లు పెంచి లబ్ధిదారులందరిని గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు.

లబ్ధిదారులు అందరు కలిసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకు వెళ్తామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా సోమవారం కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లాలని లబ్ధిదారులు ఆలోచనలో ఉన్నారు. అధికారులు విషయంపై చర్య తీసుకొని ఎడల పెద్ద ఎత్తున మండల ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని తెలియజేశారు.

## యశోదలో అధునాతన చేతి పునర్నిర్మాణ శస్త్రచికిత్స

- పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ప్రకాష్




**కొత్తగూడెం, నవంబర్ 6(ప్రజాజ్యోతి ):** హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ ప్లాస్టిక్ మరియు పునర్నిర్మాణ శస్త్రచికిత్స విభాగం, శస్త్రచికిత్స నైపుణ్యంతో, భూక్య లింగమూర్తికి సంక్లిష్టమైన డబుల్-లెవల్ పోర్ ఆర్మ్ పునర్నిర్మాణాన్ని విజయవంతంగా నిర్వహించమని గురువారం కొత్తగూడెంలోని శ్రీకృష్ణ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ పి. ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగమూర్తికి పనిలో ఉన్నప్పుడు ఐరన్-కటింగ్ యంత్రం వలన ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాగా, స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందిన తర్వాత రోగిని యశోద హాస్పిటల్స్ కు తీసుకువచ్చారు అని పరీక్షలో, అతనికి లోతైన గాయాలు, చేతి కదలికలు కోల్పోవడం మరియు గాయం చలనం లేకపోవడం వంటివి కనిపించాయి. ప్రాక్సిమల్ మరియు డిస్టల్ ముంజేయి రెండింటిలోనూ బహుళ స్నాయువులు, నరాలు మరియు నాళాలను అన్వేపించడానికి మరియు మరమ్మత్తు చేయడానికి వెంటనే శస్త్రచికిత్స చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. కన్సల్టెంట్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, ప్రక్రియలో అదునాతన పునర్నిర్మాణ పద్ధతులను ఉపయోగించి క్లిష్టమైన నిర్మాణాల మైక్రోసర్జికల్ మరమ్మత్తుతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించమన్నారు.

**మెరుగైన సేవలకు యశోద హాస్పిటల్స్**

గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలక్ పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అదునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు, చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెంది, పీషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తు, యశోద గ్రూప్ మెడిసిన్, సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ, సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం, అధునాతన విదానాలను నిర్వహిస్తుంది అని భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్ లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి, సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్, బాలరాజు, శస్త్ర చికిత్స నిర్వహించుకున్న భూక్య లింగమూర్తి పాల్గొన్నారు.

## జాగ్రత్తలతోనే వ్యాధుల దూరం

- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి
- ప్రజలకు ప్రభుత్వ వైద్యుల సూచన
- పలు గ్రామాల్లో వైద్యశిబిరాల నిర్వహణ

**టేకులపల్లి,నవంబర్06, ప్రజాజ్యోతి:** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని డాక్టర్ కందుల దినేష్ పేర్కొన్నారు.గురువారం బొమ్మనపల్లి, కుంటల్ల, సులానగర్, సంపత్ నగర్, దుబ్బతండ, కొత్త తండ, చింతోనిచెలక తండ, బోడు, కోయగూడెం,గంగారం, టేకులపల్లి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆరోగ్య సమావేశాలు, ఆదికర్మ యోగి గ్రామసభలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాలలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరిగింది. టేకులపల్లి లోని కస్తూరిబా గాంధీ బిసి బాలుర హాస్టల్లో జరిగిన వైద్య శిబిరంలో వైద్యాధికారి పాల్గొని పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి తగు చికిత్సను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలతో మాట్లాడుతూ చలికాలంలో చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జ విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హారిక,ధరణి,శైలజ, ఇంద్రజ, అమూల్య, ఏఎన్ఎంలు మానస, కమల, రమా కుమారి,కళావతి, వీరభద్రమ్మ,సులోచన, స్వప్న, వెంకటరమణ,అరుణకుమారి, సుజాత,లక్ష్మీ బాయి, చంద్రకళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

